జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు



తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435



PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 179 | మంగళవారం 25 నవంబర్– 2025 | పేజీలు : 4 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.



## నూతన సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం



న్యూఢిల్లీ(సందేశం టైమ్స్): భారతదేశ 53వ ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం నాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు.

2 లో

## కుటుంబ సమగ్ర సమాచారంతో స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్...



ఒకే కార్డుతో ప్రభుత్వ పథకాలు, పౌర సేవల పర్యవేక్షణ రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్ ద్వారా వివరాల సేకరణ ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష వచ్చే ఏడాది జూన్ నాటికి 1.4 కోట్ల కార్డుల జారీ లక్ష్యం

### సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం

### రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ జారీకి నిర్ణయం

అమరావతి, నవంబరు 24 (సందేశం టైమ్స్): రాష్ట్రంలో సుపరిపాలన అందించే దిశగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సేవలను మరింత పారదర్శకంగా ప్రజలకు చేరవేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక విప్లవాత్మకమైన అడుగు ముందుకు వేసింది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి, వారి సమగ్ర సమాచారంతో కూడిన 'స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్'ను జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. 'ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం' (ఎఫ్‌బీఎంఎస్) అమలు ద్వారా కుటుంబ సాధికారిత సాధించాలని ఆయన స్పష్టం చేశారు.సోమవారం నాడు సచివాలయంలో ఎఫ్‌బీఎంఎస్‌పై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, పౌర సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చవచ్చని అన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి సాంకేతిక వెన్నెముకగా రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) ఆధ్వర్యంలోని డేటా లేక్‌ను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్నే ప్రామాణికంగా తీసుకుని ఇతర శాఖలు కూడా వాడుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు వచ్చే ఏడాది జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ ఫ్యామిలీ

మిగతా 2లో..

## రైతులను ఆర్థికంగా ఆదుకుంటాం.. ఇదే మా బాధ్యత: మంత్రి అచ్చెన్నాయుడు



కృష్ణా,నవంబరు 24 (సందేశం టైమ్స్): జిల్లాలోని ఘంటశాలలో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగం వ్యవసాయం,

2 లో

## కోట్లాది భక్తుల పవిత్ర నమ్మకాన్ని విచ్ఛిన్నం చేశారు: పవన్ కల్యాణ్

### తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై పవన్ ట్వీట్



గత ప్రభుత్వం భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని విమర్శ
వైసీపీ హయాంలో టీటీడీ బోర్డు భక్తుల మనోభావాలను గాయపరిచిందని మండిపాటు

తిరుమల, నవంబరు 24 (సందేశం టైమ్స్): తిరుమలలో కల్తీ నెయ్యి వాడకంపై జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. గత వైసీపీ ప్రభుత్వంపై, అప్పటి టీటీడీ బోర్డుపై సంచలన ఆరోపణలు చేస్తూ ఆయన ట్వీట్ చేశారు. గత ఐదేళ్ల పాలనలో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశారని, వారి నమ్మకానికి ద్రోహం చేశారని తీవ్రంగా విమర్శించారు."తిరుమల కేవలం ఆలయం కాదు, అది మన భక్తికి మూలం. ప్రగాఢ విశ్వాసంతో మనమంతా అక్కడికి వెళతాం. కానీ గత ప్రభుత్వ హయాంలోని టీటీడీ బోర్డు, అధికారులు భక్తుల హృదయాలను విచ్ఛిన్నం చేశారు. మన భక్తిని వారు ఒక అవకాశంగా చూశారు" అని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి ఒక అవకాశం ఇవ్వడం ద్వారా ప్రతి భక్తుడు మోసపోయాడని ఆయన అన్నారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో సుమారు 10.97 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని, అంటే ప్రతిరోజూ సగటున 60 వేల మంది తిరుమల వచ్చారని పవన్ గుర్తుచేశారు. సామాన్యుల నుంచి రాష్ట్రపతి, ప్రధానమంత్రి వంటి అత్యున్నత స్థాయి వ్యక్తుల వరకు అందరూ దర్శించుకునే పవిత్ర క్షేత్రంలో నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన పవిత్రమైన నమ్మకాన్ని వారు పూర్తిగా విచ్ఛిన్నం చేశారని పవన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## పార్టీ ఉంటేనే మనకు గుర్తింపు: అనిత

టీడీపీ ఉంటేనే నాయకులకు గుర్తింపు ఉంటుందన్న అనిత
అధికారం వచ్చిందని ఎవరూ నిర్లక్ష్యంగా ఉండొద్దని సూచన
స్థానిక ఎన్నికల్లో కూటమి గెలుపునకు కృషి చేయాలని పిలుపు



2 లో

అమరావతి, నవంబరు 24 (సందేశం టైమ్స్): తెలుగుదేశం పార్టీ ఉంటేనే నాయకులుగా మనలాంటి వారికి గుర్తింపు ఉంటుందని, అధికారం చేతికి వచ్చిందన్న నిర్లక్ష్యం ఎవరిలోనూ ఉండకూడదని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

## జగన్ అండ్ కో కుట్రలు, కుతంత్రాలతో రగిలిపోతున్నారు: మంత్రి అనగాని



అమరావతి, నవంబరు 24(సందేశం టైమ్స్): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

2 లో

## కోటి సంతకాల సేకరణ విజయవంతం: పెద్దిరెడ్డి



అమరావతి, నవంబరు 24 (సందేశం టైమ్స్): రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన కోటి సంతకాల సేకరణ విజయ వంతంగా ముగిసిం దని వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రజలు పాల్గొన్నారని, టీడీపీ సానుభూతిపరులు కూడా భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. పేద పిల్లలు డాక్టర్లు కావాలనే కలను వైసీపీ ప్రభుత్వం నెరవేర్చిందని, 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తెచ్చిందన్నారు. మెడికల్ కాలేజీలను ప్రభుత్వం పూర్తిచేయాలని, పేద పిల్లలు డాక్టర్లు అయ్యేందుకు సహకరించాలని కోరారు.

## పిల్లలకు నైతిక విలువలు చాలా అవసరం: మంత్రి లోకేష్



విజయవాడ,నవంబరు 24(సందేశం టైమ్స్):నైతిక విలువలు, సమాజంలో మార్పుకు సంబంధించి సలహాదారుగా చాగంటి కోటేశ్వరరావును తీసుకున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈరోజు (సోమవారం) తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విలువలు, విద్యా సదస్సులో మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. చాగంటికి క్యాబినెట్ ర్యాంక్ ఇచ్చి సలహాదారుగా నియమించామని తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు ప్రభుత్వ వాహనం వాడలేదని.. సొంతంగానే తన ఫోన్ బిల్లు చెల్లిస్తున్నారని చెప్పుకొచ్చారు. బడిలో పిల్లలకు ఆట పాటలు చదువుతో పాటు నైతిక విలువలు అందించాలని సూచించారు. ఆటోమిక్ ఎనర్జీని విద్యుత్ తయారీకి వాడితే దేశం అంతా ఘనంగా వెలుగుతుందని.. అదే ఆటోమిక్ ఎనర్జీని బాంబు తయారీకి వాడితే హిరోషిమా నాగసాకిలా తయారవుతుందని అన్నారు.ప్రభుత్వం పుస్తకాలు రూపొందిస్తోందన్నారు. ఇంట్లో నుంచి మార్పు మొదలవ్వాలని.. తల్లిదండ్రులు ఈ బాధ్యత తీసుకోవాలని కోరారు. మహిళలను గౌరవించినప్పుడు సమాజం బాగుపడుతుందని తెలిపారు. వెబ్ సిరీస్‌లోనూ మహిళలను అగౌరవంగా చూపకూడదన్నారు.

మిగతా 2లో..

## నెల్లూరు మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానం నోటీసు జారీ



నెల్లూరు నవంబరు 24 (సందేశం టైమ్స్): నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతిని లక్ష్యంగా చేస్తూ కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మాన నోటీసు ఇచ్చారు. ఈ నోటీసును మొత్తం 40 మంది కార్పొరేటర్లు జేసీ వెంకటేశ్వర్లుకు సమర్పించారు. మేయర్ దంపతులు నగర అభివృద్ధి కార్యక్రమాలకు తరచూ అడ్డంకులు సృష్టిస్తున్నారని కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. వారి వ్యవహార శైలి, అవినీతితో ప్రభుత్వానికి చెడు పేరు తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. మేయర్ దంపతుల జోక్యంతో ఫైళ్లు ముందుకు కదలకుండా పోతున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అంశాలన్నింటినీ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సోమవారం మేయర్‌పై అవిశ్వాస తీర్మాన నోటీసు జారీ చేశారు. గతంలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో నగరంలోని 54 డివిజన్లను వైసిపి తమ ఆధీనంలోకి తెచ్చుకున్న విషయం విదితమే.

## నూతన సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం

ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం.జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బిహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి.

## కుటుంబ సమగ్ర సమాచారంతో స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్... సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం

కార్డులను పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ కార్డులో దాదాపు 25 రకాల వివరాలతో పాటు 'పీ4' లాంటి అంశాలను కూడా పొందుపరచాలని సూచించారు. కుటుంబంలోని సభ్యుల వ్యాక్సినేషన్ వివరాలు, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ పత్రం, పౌష్టికాహార స్థితి, రేషన్ కార్డు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, వృద్ధులు, వితంతువులకు అందే పెన్షన్ల వరకు అన్ని వివరాలను ఈ కార్డు ద్వారా ట్రాక్ చేసేలా వ్యవస్థను రూపొందించాలని అన్నారు.కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాలకు మాత్రమే ఈ వ్యవస్థను పరిమితం చేయవద్దని, పౌరులకు సంబంధించిన స్టాటిక్, డైనమిక్ డేటాను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ, వారి జీవితంలోని ప్రతి దశలో ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. కొన్ని పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లను ఈ వ్యవస్థ ద్వారా అధిగమించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు నిరంతరం అప్‌డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### జగన్ అండ్ కో కుట్రలు, కుతంత్రాలతో రగిలిపోతున్నారు: మంత్రి అనగాని

జగన్ అండ్ కోకు కుట్రలు, కుతంత్రాలతో పాటు కుళ్లు, ఈర్ష్య, అసూయలు బాగా పెరిగిపోతున్నాయని ఎద్దేవా చేశారు. ఇవాళ(సోమవారం) అమరావతి వేదికగా మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు సంతోషంగా ఉంటే ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. పంచ సూత్రాల పేరుతో తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు మంత్రి అనగాని సత్యప్రసాద్.తమ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి అసూయతో జగన్ అండ్ కో రగిలిపోతున్నారని దెప్పిపొడిచారు. జగన్ రెడ్డి పాలనలో రైతులకు ఆత్మహత్యలే శరణ్యమయ్యాయని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏడాదికి సగటున 700 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## పిల్లలకు నైతిక విలువలు చాలా అవసరం: మంత్రి లోకేష్

మగవారు, మహిళలు ఇద్దరు సమానమే అ[illegible]శారు. పిల్లలను చూస్తే దేవుడిని చూసినట్టు ఉంటుందని.. వాళ్ళని బాగా చూసుకోవాలని పేర్కొన్నారు. డ్రగ్స్‌పై తమ ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందని.. దీన్ని అంతా సీరియస్‌గా తీసుకోవాలన్నారు. మార్కులు తక్కువగా వచ్చాయని ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి సరికాదన్నారు. జీవితంలో అవమానాలు సహజమని.. లక్ష్యంతో పనిచేస్తే విజయం సాధించగలమని చెప్పుకొచ్చారు. టీచర్ల సమస్యలు చాలా వరకు పరిష్కరించామని తెలిపారు. కేజీ నుంచి పీజీ వరకు కరికులంలో మార్పులు తెస్తున్నామన్నారు. పుస్తకాల్లో ప్రజాప్రతినిధుల ఫోటోలు.. పార్టీ రంగులు లేవన్నారు. ప్రభుత్వం బాధ్యతగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు.

## పార్టీ ఉంటేనే మనకు గుర్తింపు: అనిత

కార్యక్రమం ప్రారంభంలో జిల్లా అధ్యక్షుడు తాతయ్య బాబుతో కలిసి మంత్రి అనిత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, నూతన కమిటీల సభ్యులతో ప్రమాణం చేయించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అవమానాలు, కష్టాలు ఎదుర్కొన్న కార్యకర్తల సమష్టి కృషితోనే నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కష్టపడి పనిచేసే వారికే పార్టీలో ప్రాధాన్యత ఉంటుంది. పదవులను అలంకరణగా కాకుండా బాధ్యతగా భావించాలి" అని సూచించారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో పనిచేసి కూటమి అభ్యర్థుల విజయం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే నర్సీపట్నం అడ్డు రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల నాటికి నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ఉద్యోగం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

### రైతులను ఆర్థికంగా ఆదుకుంటాం.. ఇదే మా బాధ్యత: మంత్రి అచ్చెన్నాయుడు

వ్యవసాయ అనుబంధ రంగాలు అని తెలిపారు. రాష్ట్రంలో నూటికి 64 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడ్డారన్నారు. గత పాలకులు వ్యవసాయ రంగాన్ని అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. పంట చేతికొచ్చాక ప్రతి సంవత్సరం తుఫానులు రావడంతో రైతులు నష్టానికి గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరానికి సాగునీరు ఇవ్వాలని ధృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆర్థికంగా ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని... ఆ బాధ్యతను తాము నిర్వహిస్తున్నామని వెల్లడించారు. చంద్రబాబు రైతన్నా మీకోసం కార్యక్రమం పెట్టి రైతులను రోడ్డున పడేశారని ఒక వ్యక్తి నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. ఎవరైనా ఏమైనా అనుకుంటారేమోనని కూడా లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏదైనా ఒక స్టేట్‌మెంట్ ఇస్తే తాటికాయ అంత అక్షరాలతో పనికిమాలిన టీవీ, పేపర్లో రాస్తారని.. వాటిని రైతులు నమ్మేస్తారని జగన్ అనుకుంటే బాధేస్తోందన్నారు. ఆ వ్యక్తి ఇప్పుడే ఆకాశం నుంచి దిగి రాలేదని.. ఆ వ్యక్తి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పాలించారంటూ జగన్ ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు.

## మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం..

# నాణ్యమైన ఇందిరమ్మ చీరల పంపిణీ



**మునగాలలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**100% రాయితీపై ఉచిత చేప పిల్లల విడుదల**

**మహిళలకు 'ఇందిరమ్మ' కానుకలు అందజేత**




(మునగాల – ప్రతినిధి): మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందిస్తున్నామని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా మునగాల చెరువులో 100 శాతం రాయితీపై ప్రభుత్వం అందించిన ఉచిత చేప పిల్లలను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వదిలారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చేపల పెంపకం వృత్తిగా జీవిస్తున్న ముదిరాజ్, బెస్త, గంగపుత్ర సామాజిక వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఈ ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం మత్స్య వృత్తిదారుల కుటుంబాలకు ఎంతో ఆసరాగా ఉంటుందని తెలిపారు. అనంతరం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. సిరిసిల్ల నేతన్నల నైపుణ్యంతో, అద్భుతమైన డిజైన్లతో రూపొందించిన నాణ్యమైన చీరలను ప్రభుత్వం అందిస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, మండల స్పెషల్ ఆఫీసర్ శిరీష, తాహసీల్దార్ సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మత్స్యకార సంఘం అధ్యక్షుడు పిట్టల శ్రీను, ఉప్పుల జానకి రెడ్డి, మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, గంధం సైదులు, కాసర్ల బోసు, కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**నేడు వడ్డీ లేని రుణాల పంపిణీకి సర్వం సిద్ధం**

**సూర్యాపేట జిల్లాలో 13,779 సంఘాలకు రూ. 6.99 కోట్లు విడుదల**

**వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**




(సూర్యాపేట – ప్రతినిధి): మహిళల ఆర్థిక స్వావలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తోందని, వారి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, సీఎస్ రామకృష్ణారావులతో కలిసి జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**మహిళా సాధికారతే లక్ష్యం:**

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ విజయవంతంగా సాగుతోందని, నాణ్యతపై మహిళల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఇదే స్ఫూర్తితో మంగళవారం (నేడు) రాష్ట్రవ్యాప్తంగా మరో విడత వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 3.50 లక్షల స్వయం సహాయక సంఘాలకు రూ. 300.40 కోట్లు విడుదల చేశామన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళా సమాఖ్యలను భాగస్వామ్యం చేస్తూ, పండుగ వాతావరణంలో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

**సూర్యాపేట జిల్లాలో రూ. 6.99 కోట్లు:**

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు మాట్లాడారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 13,779 స్వయం సహాయక సంఘాలకు రూ. 6 కోట్ల 99 లక్షల వడ్డీ లేని రుణాలను విడుదల చేశామని తెలిపారు. మంగళవారం (నేడు) అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల చేతుల మీదుగా మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం




ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమ పర్యవేక్షణకు ఆర్డీవోలను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించినట్లు తెలిపారు. గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను మహిళలకు వివరించాలని సూచించారు.

**పారదర్శకంగా ఇండ్ల కేటాయింపు:**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని, అర్హులైన నిరుపేదలకే ఇళ్లు దక్కేలా చూడాలని సీఎస్ రామకృష్ణారావు సూచించారు.ఈ సమావేశంలో డీఆర్డీవో వి.వి. అప్పారావు, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, డీటీడీవో శంకర్, అడిషనల్ పీడీ సురేష్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కే. సరిత, కార్యదర్శి జమున తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు

**వారం రోజుల్లో పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలి.. లేదంటే చర్యలు తప్పవు అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు కార్మిక బీమా పెంపు పోస్టర్ ఆవిష్కరణ**





సూర్యాపేట, నవంబర్ 24 (వార్తా విభాగం): రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు అధికారులను ఆదేశించారు. సోమవారం నవీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు.

**వారంలోగా పెండింగ్ దరఖాస్తులు పూర్తి కావాలి:**

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల్లో ప్రజావాణి ఫిర్యాదులు చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక సమయం కేటాయించాలని సూచించారు. వారం రోజుల్లోగా రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రజావాణి ఫిర్యాదుల స్థితిగతులపై (%హ్ఫ్బం%) సమీక్ష నిర్వహిస్తామని, అప్పటికీ పరిష్కారం కాకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**కార్మికులకు భరోసా 'లేబర్ ఇన్సూరెన్స్':**

అనంతరం కార్మిక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కార్మిక బీమా పెంపు పోస్టర్‌ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. అవ్యవస్థీకృత రంగం, భవన నిర్మాణ రంగంలోని కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం లేబర్ ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షలు, శాశ్వత అంగవైకల్యం కలిగితే రూ. 6 లక్షలు, పాక్షిక అంగవైకల్యం కలిగితే రూ. 4 లక్షలు, సహజ మరణానికి రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. జిల్లాలో ఇప్పటికే 1,35,885 మంది కార్మికులు రిజిస్టర్ అయ్యారని, మిగిలిన వారిని కూడా చేర్పించేలా అధికారులు అవగాహన కల్పించాలని కోరారు.

**66 దరఖాస్తులు:**

సోమవారం నాటి ప్రజావాణిలో మొత్తం 66 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా భూ సమస్యలకు సంబంధించి 25, ఎంపీడీవోలకు 11, డీడబ్ల్యూవోకు 4, ఆర్డీవోలకు 3, ఇతర శాఖలకు 23 దరఖాస్తులు అందాయి. వీటిని సంబంధిత శాఖలకు బదిలీ చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్, డీఆర్డీఓ వి.వి. అప్పారావు, హౌజింగ్ పీడీ సిద్ధార్థ, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ, డీఏఓ శ్రీధర్ రెడ్డి, డీడబ్ల్యూఓ నరసింహారావు, డీఎంహెచ్ఓ వెంకట రమణ, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



(సందేశం టైమ్స్) సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 24 నేడు మునిపల్లి మండలం లోని మునిపల్లి, మల్లారెడ్డి పేట్, బుస్సారెడ్డి పల్లి,మల్లికార్జున పల్లి, హైద్లపూర్,అల్లాపూర్ తక్కడపల్లి,బోడపల్లి, చిన్న చెల్మడ, ఖమ్మం పల్లి,పోల్కంపల్లి, గొర్రెగాట్, గోపులారం,బుదేరా,ఇబ్రహీం పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు పల్లెల్లో ప్రతి స్వయం సహాయక సంఘం ఆడబిడ్డ ఇంటికీ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మునిపల్లి మండల నాయకులు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం మునిపల్లి మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘం ఆడబిడ్డలకు'పుట్టింటి సారె' మాదిరిగా ఆత్మ గౌరవంతో కూడిన నాణ్యమైన ఇందిరమ్మ చీరల పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో పిల్లోడి సతీష్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు యం సుధాకర్ రెడ్డి చేర్మెన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ రైకోడ్ ఎంపీడీఓ సార్ DT ప్రదీప్ APM నర్సింలు CC లు సంగమేశ్వర్, శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు రసూల్ పటేల్ మునిపల్లి మండల సీనియర్ నాయకులు నాయకోటి సంగమేష్ మరియు కాంగ్రెస్ నాయకులు మరియు ఆయా గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు, స్వయం సహకార సంఘ మహిళలుపాల్గొన్నారు

## తాలెల్మ గ్రామంలో మహిళలకు చీరల పంపిణీ



(సందేశం టైమ్స్) అందోల్ నియోజకవర్గం ప్రతినిధి 24నవంబర్ సంగారెడ్డి జిల్లా అందోల్ మండల్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు తాలెల్మ గ్రామంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి మహిళకు చీర అందే విధంగా పంపిణీ చేపట్టినట్టు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాధర్, అశోక్, మాజీ సర్పంచ్ మంతూరి మాణిక్యం గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బగిలి మల్లన్న, మాజీ ఎంపీటీసీ దండు నాగభూషణం, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సింగురాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బగిలి అంజన్న, యువజన కాంగ్రెస్ నాయకుడు గడి కాడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.గ్రామ మహిళలు చీరలు అందుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలుతెలిపారు.

## గొర్రెకల్‌లో త్రాగునీటి ఫిల్టర్ ప్రారంభం



(సందేశం టైమ్స్) సంగారెడ్డి జిల్లాప్రతినిధి 24నవంబర్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలంలోని గొర్రెకల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన త్రాగునీటి ఫిల్టర్‌ను శనివారం గ్రామ పెద్దలు సాంప్రదాయ పూజలతో ప్రారంభించారు. కడారి నరసింహ గౌడ్ కుమారుడు కృష్ణ గౌడ్ స్వయంగా గ్రామస్థుల కోసం ఈ త్రాగునీటి ఫిల్టర్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సిద్ది రామప్ప, మల్లన్న, కాడి మల్లప్ప, ముంగే సూరెడ్డి పాల్గొన్నారు. గ్రామస్థులకు ఎల్లప్పుడూ శుద్ధ త్రాగునీరు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ ఫిల్టర్‌ను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కేవలం పది రూపాయలకు ఒక్క టీన్ బాటిల్ నీటిని విక్రయించేలా ధరను నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే గ్రామంలోని చిన్నపాటి శుభకార్యాలు, ఫంక్షన్లకు కూడా ఫిల్టర్ నీటిని సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు.ఫిల్టర్ పంపు ప్రారంభంతో నీటిని దూరం నుంచి తెచ్చే భారం తగ్గడంతో గ్రామస్థులకు ఎంతో సౌకర్యం కలిగిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, స్థానికులు భారీ సంఖ్యలోపాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో ప్రజావాణి/గ్రీవెన్స్ డే కార్యక్రమం





(సందేశం టైమ్స్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 24నవంబర్ సంగారెడ్డి జిల్లా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఈ రోజు (సోమవారం) ప్రజావాణి/గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ స్వయంగా కార్యక్రమంలో పాల్గొని, ఫిర్యాదుదారుల నుంచి ప్రత్యక్షంగా ఫిర్యాదులను స్వీకరించారు.ఎస్పీ పరితోష్ పంకజ్ ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, సమస్యల నేపథ్యంపై సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి సమాచారం సేకరించారు. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, బాధితులకు అండగా నిలవాలని ఎస్‌హెచ్‌ఓలకు సూచనలు జారీ చేశారు.స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమస్యలు పరిష్కారం కానప్పుడు, ఎలాంటి మూడో వ్యక్తి జోక్యం లేకుండా, ప్రలోభాలకు లోనుకాకుండా, జిల్లా పోలీస్ కార్యాలయంలో నేరుగా ప్రజావాణి సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు ఎస్పీ సూచించారు.ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును నిరంతరం సమీక్షిస్తూ, ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌పేర్కొన్నారు.

## వందేమాతరం 150 ఏళ్ల వేడుకల్లో విద్యార్థుల గానం

**అందోల్ అసెంబ్లీ కన్వీనర్ వట్పల్లి మండల్ బీజేపీ పార్టీ అధ్యక్షులు**



(సందేశం టైమ్స్) వట్టిపల్లి, నవంబర్ 24 (ప్రజాదర్బార్):వట్టిపల్లి మండలంలో ఉన్న పోతులబోగుడ మోడల్ స్కూల్ & కాలేజ్ లో వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పూర్తి గేయాన్ని ఘనంగా ఆలపించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆందోల్ అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ హాజరయ్యారు. వందేమాతరం దేశ స్వాతంత్ర్య పోరాటంలో అందరికీ స్ఫూర్తినిచ్చిన గీతమని, ప్రతి విద్యార్థి పూర్తి గేయాన్ని నేర్చుకుని గర్వంగా ఆలపించాలని ఆయన విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భూమయ్య, వట్టిపల్లి మండల అధ్యక్షుడు అశోక్ కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు అరవింద్, బీజేవైఎం అసెంబ్లీ కో-కన్వీనర్ అనిల్, అలాగే శివమూర్తి, వెంకట్రావు, రాజు, సంగమేశ్వర్ పాల్గొన్నారు.మోడల్ స్కూల్ పరిధిలో విద్యార్థులు వందేమాతరం 150 ఏళ్ల పురస్కరించుకుని పూర్తి గేయాన్ని ఆలపించగా, బీజేవైఎం అధ్యక్షుడు మఠం చంద్రశేఖర్ వారికి అభినందనలుతెలిపారు.

# రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

## నవంబర్ 28 న చలో సూర్యపేటలో"గీతన్నల రణభేరి"బహిరంగ సభను జయప్రదం చేయండి...


## తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్



(సందేశం టైమ్స్) సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 24 తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కల్లుగీత వృత్తిని ఆధునికరించి వృత్తిలో ఉపాధి పెంపొందించాలని కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని ఈనెల 28వ తేదీన సూర్యపేట పట్టణంలో జరగనున్న "గీతన్న రణభేరి" బహిరంగ సభను కల్లుగీత కార్మికులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ పిలుపునిచ్చారు. ఈరోజు సంగారెడ్డి లోనిIB లోలికల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా లిజిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేని ఫెస్టోలో గీత కార్మికుల సమస్యలుపరిష్కరిస్తామని కల్లుగీత కార్పొరేషన్ కు నిధులు కేటాయించి ఆర్థికంగా ఆదుకుంటామని అలాగే పెండింగ్ఉన్న గీతకార్మికుల ఎక్స్గ్రేషియోలు విడుదల చేస్తామని కల్లుగీత వృత్తిని మారు తున్న పరిస్థితులకు అనుగుణంగాటెక్నాలజీని జోడించిఆధునీకరణ చేస్తామని నీరా ప్రాజెక్టు ద్వారా చదువుకున్న నిరుద్యోగ యువతకు మహిళలకు ఉపాధి కల్పించితాటిఉత్పత్తులు ప్రోత్సహిస్తామని అలాగే కల్లుగీత వృత్తికి ఆటంకంగా ఉన్న బెల్టు బ్రాందీ షాపులను రాష్ట్రంలో లేకుండా చేసి గీత కార్మికుల ఉపాధిని కాపాడుతామని హామీ ఇచ్చి ఆచరణలో ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ప్రభుత్వాన్నివిమర్శించారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారం కావాలి అంటే పోరాటం తప్ప మరో మార్గం లేదని అన్నారు.గీత కార్మికుల పోరాటం ఆందోళన చూసి ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ ఉన్నత స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించిందనిసమావేశాలకే పరిమితం కాకుండా కల్లుగీత కార్మిక సంఘం లేవనెత్తిన డిమాండ్ల పరిష్కారం కోసం పూనుకోవాలని డిమాండ్ చేశారు ఈ యొక్క రాష్ట్ర మహాసభలకు జిల్లాలోని గౌడ సోదరులు గీతా కార్మికులు ఇంటి ఒక్క మనిషి ఊరుకో బండి సూర్యాపేటకు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు రామా గౌడ్ సంగారెడ్డి మండల ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్ వెంకటేశం గౌడ్ సాయ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ ఈశ్వర్ గౌడ్ ఆంజనేయులు గౌడ్ కృష్ణ గౌడ్ మల్లేశం గౌడ్ నవీన్ గౌడ్ కుమార్ గౌడ్ తదితరులుపాల్గొన్నారు.

# "లోకచంద్ర ఆత్మహత్య కేసుకు పూర్తి న్యాయం చేస్తాం"

# ఎస్పీ పంకజ్ పరితోష్






(సందేశం టైమ్స్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 24నవంబర్ సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలో 50 రోజుల క్రితం చోటుచేసుకున్న లోకచంద్ర (30) ఆత్మహత్య కేసు మళ్లీ చర్చనీయాంశంగా మారింది. బహుజన సమాజ్ పార్టీ అందోల్ నాయకుడు మరియు క్లింకర యూట్యూబ్ ఛానల్ సీఈఓ అయిన అల్లే లోకచంద్ర మంజీరా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని జిల్లాఎస్పీ పంకజ్ పరితోష్ హామీ ఇచ్చారని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మోహన్ తెలిపారు. సోమవారం మృతుడు లోకచంద్ర తల్లి అల్లె ప్రమీలతో పాటు బీఎస్పీ బృందం ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించింది. లోకచంద్ర ఆత్మహత్యకు గల కారణాలను వివరించిన లిఖితపూర్వక పత్రాలు, అలాగే భూవివాదానికి సంబంధించిన ఆధారాలను ఎస్పీకి అంద జేశారు. పత్రాలను పరిశీలించిన ఎస్పీ, ఈ కేసులో ఇప్పటికే ఒక పోలీసు అధికారిని సస్పెండ్ చేసినట్లు తెలిపారు. మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని, ఆత్మహత్యకు కారణమైన వారెవ్వరైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. త్వరలోనే సంబంధితులపై చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చినట్లు మోహన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఎస్పీ ప్రధాన కార్యదర్శి సుధీర్, కార్యదర్శి అశోక్, అందోల్ బాధ్యతలు చూసే బుచ్చయ్యతో పాటు మృతుడు లోకచంద్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జీడి సారయ్య వ్యాఖ్యలపై బ్రాహ్మణ సంఘం ఆందోళన





(సందేశం టైమ్స్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 24నవంబర్ TBSSS-CPST ఆదేశాల మేరకు జీడి సారయ్య చేసిన అవమానకర వ్యాఖ్యలకు వ్యతిరేకంగా సంగారెడ్డి మండల బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మండల సంఘం అధ్యక్షుడు, TBSSS లీగల్ సెల్ కో కన్వీనర్ రవిశంకర్, TBSSS లీగల్ సెల్ కన్వీనర్ విజయ భాస్కర్, వైకుంఠపురం ఆలయ ధర్మాధికారి వరదాచార్యులు, TBSSS జాయింట్ సెక్రటరీలు శ్యామ్‌రావు పట్వారీ, వసంత్‌రావు పటేల్, సురేశ్ జోషి, మహిళా కార్యదర్శి శిరీషా అశోక్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు. సంఘం నాయకులు మాట్లాడుతూ సామాజిక వర్గాన్ని అవమానించేలా ప్రాచుర్యంలోకి వచ్చిన పాటలోని వ్యాఖ్యలపై సంబంధిత వ్యక్తిపై తక్షణ చర్యలు తీసుకోవాలని, చట్టపరంగా శిక్షించాలనే డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్‌లకు వినతిపత్రం సమర్పించారు. నిరసన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాధవి కులకర్ణి, నరేష్ దేశ్‌పాండే, సంగారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రావు, కోశాధికారి మారుతిరావు కులకర్ణి, మహిళా బాధ్యులు రజనీ రమేష్, జ్యోతి చంద్రిక, సరిత తదితరులుపాల్గొన్నారు.

# జీవో 46 ప్రతులను దగ్ధదాం చేస్తూ సంగారెడ్డి జిల్లా బీసీ జే ఏ సి ఆధ్వర్యంలో సంగారెడ్డి లో నిరసన.





(సందేశం టైమ్స్)నారాయణఖేడ్ ఇంచార్జి స్థానిక సంస్థ ల ఎన్నికల నిర్వహణ కొరకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి వో 46 రద్దు చేయాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా బీసీ జే ఏ సి ఆధ్వర్యంలో జి వో 46 ప్రతులను దగ్ధధం చేసిన సంగారెడ్డి ప్రధాన రహదారి మీద నిరసన తెలిపిన బీసీ జే ఏ సి నాయకులు అనంతరం వేలేకరులతో మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం బీసీ లకు ఇచ్చిన హామీ మేరకు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లకు చట్ట బద్ధత కల్పించాలని. రాజ్యాంగసవరణ చేసిన బీసీ రిజర్వేషన్ లు 9 వ షెడ్యూల్ లో చేర్చాలని. తెలంగాణా ప్రభుత్వం వెంటనే అఖిల పక్షన్ని ఢిల్లీ కీ తీసుకెల్లి ప్రధాన మంత్రి, రాష్ట్ర పతి ని బీసీ లకు 42 శాతం చట్ట బద్దతకు కల్పించి స్థానిక సంస్థ ల ఎన్నికలకు వెళ్లేలా చర్యలు తీసుకోని వెంటనే 46 జి వో ను రద్దు చేసి బీసీ ల కు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమం లో బీసీ జే ఏ సి చైర్మన్ పి ప్రభుగౌడ్, కో ఆర్డినేటర్ వై అశోక్ కుమార్, వర్కింగ్ చైర్మన్ గోకుల్ కృష్ణ, వైస్ చైర్మన్ శ్రీధర్ మహేంద్ర కన్వీనర్ మల్లికార్జున్ పాటిల్, కో కన్వీనర్ లక్ష్మి, మంగగౌడ్ నాగ రాణివీరమణి శృతిగౌడ్ బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు సాయి భాష నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నాగభూషణం గోపాల్ శ్రీనివాస్ పద్మశాలి విట్టల్ విశ్వపతి తదితరులుపాల్గొన్నారు.

# మర్వేల్లిలో ఇందిరమ్మ చీరాల పంపిణీ

## ప్రతి స్వయం సహాయక సంఘ ఆడబిడ్డ ఇంటికి చీరలు

## ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ టి. సంగమేశ్వర్





(సందేశం టైమ్స్)సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 24నవంబర్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలంలోని మర్వేల్లి గ్రామంలో సోమవారం నాడు నిర్వహించిన ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ టి. సంగమేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామంలోని ప్రతి స్వయం సహాయక సంఘ ఆడబిడ్డ ఇంటికి ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు పటేల్, మాజీ ఉప సర్పంచ్ బస్వరాజు, చిలపల్లి యాదప్ప, గ్రామ సమాఖ్య ఓఎల్ లు టి. లక్ష్మి, చిలపల్లి ధనలక్ష్మి, గ్రూప్ అధ్యక్షులు చాకలి కవిత, రాణి, కార్యదర్శులు చిలపల్లి సునీత, మానస, కోశాధికారులు మమత, సుమలత, మాజీ ఎంపీపీ అనుసమ్మ, మల్లుగాల సునీత, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

(Sandesham Times) TG TEL/25/A0348"Title: Sandesham Times"Address: 3-82, Ananthagiri, Singavaram, Suryapet, Telangana – 508 206"Email:sandeshamtimes@gmail.com | Website: https://sandeshamtimes.com. Publisher & Printer: Amrutha Venkat Media Publication Private Limited,"3-82, Singaram, Ananthagiri Mandal, Suryapet District, Telangana – 508206" Phone: 9052045435."Printed at: Sunday Printing Press,"3-4297, Saraswathi Complex, SVN Colony, Guntur, Andhra Pradesh – 522 006